# హైకోర్టుకు 6 నెలల్లో అదనపు భవనం!

▸▸ నిర్మాణ పనులకు సీజే భూమిపూజ

అమరావతి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): హైకో ర్టుకు అదనపు భవనం నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. నేలపాడులోని హైకోర్టు ప్రాంగణానికి ఎదురుగా మూడెకరాల విస్తీర్ణంలో రూ.33.50 కోట్ల అంచనా వ్యయంతో జీ+3 భవన సముదాయం నిర్మాణానికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాం త్‌కుమార్ మిశ్రా సోమవారం భూమి పూజ చేశారు. జీ+3 భవనం అయినప్పటికీ జీ+5కు తగ్గ ట్టుగా పునాది నిర్మించనున్నారు. భవనాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని నిర్దేశించారు. దీంతో హైకోర్టుకు అదనంగా మరో 76,300 చదరపు అడుగుల వసతి సమకూరనుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో లైబ్రరీ, రికార్డు రూమ్, 2 ఫ్లెక్సిబుల్ ఆఫీసు వసతి, మొదటి రెండు అంతస్థుల్లో 6 చొప్పున కోర్టు హాల్స్, 3వ అంతస్థులో 2 కోర్టు హాళ్లు, ఒక న్యాయమూర్తుల సమావేశ మందిరం, 3 ఆఫీస్ ఛాంబర్లు, కార్యాలయ వసతి సమకూరను న్నాయి. సుమారు 60 వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.

భూమిపూజ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, ఇతర న్యాయమూర్తులు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, సెక్రటరీ రామ్ మనో హర్, సీఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణన్, జీపీలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



అమరావతిలో హైకోర్టు అదనపు భవనాలకు భూమి పూజ చేస్తున్న సీజే ప్రశాంత్ కుమార్ మిశ్రా



High Court Chief Justice Prashanth Kumar Mishra performs Bhumi Puja for the additional building at High Court at Nelapadu on Monday. Judges and officials are also seen.

# Stone laid for additional building for AP HC

HANS NEWS SERVICE
NELAPADU (AMARAVATI)

CHIEF Justice of Andhra Pradesh High Court Prashanth Kumar Mishra on Monday laid the foundation stone for the construction of an additional G+3 building adjacent to the existing High Court structure.

The G+3 structure will come up in an extent of three acre at an estimated cost of Rs 33.5 crore.

Once the additional building comes into use hopefully in six months, the High Court would have plinth area of 76,300 sq ft. It has been planned to provide a library, record room, two flexible office spaces in the ground floor. The first and second floors will have six court halls each. The new building will also provide two court halls in third floor in addition to the conference hall for the judges, three office chambers, and a spacious office premises. There would be spacious parking facility to accommodate 60 cars.

Advocate general S Sriram, AP Bar Council chairman Ghanta Rama Rao, judges, special chief secretary of municipal administration and urban development department Y Srilakshmi, secretary Ram Manohar, CRDA commissioner Vijaya Krishnan, government pleaders and advocates participated in the programme.

# హైకోర్టు అదనపు భవనానికి భూమిపూజ

- 3 ఎకరాల విస్తీర్ణం.. రూ.33.5 కోట్ల అంచనాతో నిర్మాణం
- న్యాయమూర్తుల సమావేశ మందిరంతోపాటు 14 కోర్టు హాళ్ల ఏర్పాటు



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర హైకోర్టు అదనపు భవన సముదాయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. భవన నిర్మాణానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సోమవారం భూమి పూజ చేశారు. అమరావతి నేలపాడులోని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రాంగణానికి ఎదురుగా ఉన్న 3 ఎకరాల విస్తీర్ణంలో రూ.33.50 కోట్ల అంచనా వ్యయంతో జీ ప్లస్ త్రీ భవన సముదాయం ఏర్పాటుకానుంది. నూతనంగా జీ ప్లస్ త్రీ భవన సముదాయంగా చెప్తున్నా జీ ప్లస్ ఫైవ్ పునాది రూపకల్పనతో నిర్మితం కానున్నది. గ్రౌండ్ ఫ్లోర్ తోపాటు మరో మూడు అంతస్తుల్లో నిర్మించనున్న ఈ భవన సముదాయ నిర్మాణం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆరు నెలల్లో పూర్తయితే హైకోర్టుకు అదనంగా సుమారు 76 వేల 300 చదరపు అడుగుల వసతి సమకూరుతుంది. గ్రౌండ్ ఫ్లోర్ లో లైబ్రరీ, రికార్డు రూము, 2 ఫ్లెక్సిబుల్ ఆఫీసు స్పేసులు, మొదటి, రెండు అంతసులో ఒక్కొక్క అంతస్తులో 6 కోర్టు హాల్స్ చొప్పున మొత్తం 12 కోర్టు హాళ్లు, మూడో అంతస్తులో 2 కోర్టు హాల్స్‌తో పాటు న్యాయమూర్తుల సమావేశ మందిరం, 3 ఆఫీస్ ఛాంబర్లు, కార్యాలయ స్థలం వసతికి వీలుగా డిజైన్లు రూపొందించారు. సుమారు 60 వాహనాలను నిలుపుకునేందుకు అనువుగా పార్కింగ్ స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ భానుమతి, మానవేంద్రనాథ్ రాయ్, ఎం సత్యనారాయణమూర్తి, తదితరులతో పాటు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, ఇతర న్యాయ మూర్తులు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మీ, సెక్రటరీ రామ్ మనోహర్, సి.ఆర్.డి.ఏ. కమిషనర్ విజయకృష్ణన్ తదితరు లతో పాటు పలువురు జి.పి.లు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

# హైకోర్టు అదనపు భవనానికి సీజే శంకుస్థాపన

సాక్షి, అమరావతి: హైకోర్టు అదనపు భవనానికి ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రభుత్వాధికారులు, అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనం ఎదురుగా ఉన్న 3 ఎకరాల భూమిలో రూ. 33.50 కోట్ల వ్యయంతో అదనపు భవనాన్ని నిర్మించనున్నారు. జీ+5 అంతస్తులు తట్టుకునే విధంగా పునాదులు వేయనున్నారు. ప్రస్తుతం జీ+3 అంతస్తుల భవనాన్ని నిర్మించి, అవసరాన్ని బట్టి ఐదు అంతస్తులకు పెంచుకుంటారు. ఆరు నెలల్లో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తారు. ప్రస్తుత హైకోర్టు భవనం పూర్తిస్థాయిలో కార్యకలాపాలకు సరిపోకపోవడంతో ఈ అదనపు భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కోర్టు హాళ్లు, లైబ్రరీ, సమావేశ మందిరం తదితరాలు ఉంటాయి.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Tue, 14 December 2021
https://epaper.sakshi.

ఈనాడు
epaper.eenadu.net

# హైకోర్టు అదనపు భవన నిర్మాణానికి సీజే భూమిపూజ



రాష్ట్ర హైకోర్టు అదనపు భవన సముదాయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర

**ఈనాడు, అమరావతి:** హైకోర్టు అదనపు భవన సముదాయ నిర్మాణానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర సోమవారం భూమి పూజ చేశారు. ఉదయం 9.50 నిమిషాలకు జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, ఏజీ శ్రీరామ్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, పురపాలకశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సీఆర్‌డీఏ కమిషనర్ విజయకృష్ణన్, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. భూమి పూజ కార్యక్రమానికి ముందు నిర్మాణ సముదాయం, అందులో ఏర్పాటు చేయనున్న సౌకర్యాల గురించి అధికారులు సీజేతోపాటు ఇతర న్యాయమూర్తులకు వివరించారు. ప్రస్తుత హైకోర్టుకు ఎదురుగా మూడెకరాల విస్తీర్ణంలో రూ.33.50 కోట్ల అంచనాతో ఆరు నెలల్లో జీ+3 భవనాన్ని నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్రంథాలయం, రికార్డు గదులు నిర్మిస్తారు. మొదటి, రెండు అంతస్తుల్లో ఆరేసి కోర్టు హాళ్లు, మూడో అంతస్తులో రెండు కోర్టు హాళ్లతో పాటు న్యాయమూర్తుల సమావేశ మందిరం, ఆఫీసు ఛాంబర్లు ఏర్పాటు చేస్తారు.



కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర. చిత్రంలో జస్టిస్ భానుమతి, జస్టిస్ సత్యనారాయణమూర్తి, జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ సురేష్‌రెడ్డి, జస్టిస్ కె.విజయలక్ష్మి, జస్టిస్ గంగారావు, జస్టిస్ ఎ.వి.శేషసాయి, జస్టిస్ రమేష్, జస్టిస్ సోమయాజులు, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ మన్మథరావు, జస్టిస్ దుర్గాప్రసాదరావు, జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ రవినాథ్ తిల్హారీ, జస్టిస్ జయసూర్య, రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జానకిరామరెడ్డి

Date : 14/12/2021 EditionName : ANDHRA PRADESH PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# హైకోర్టు భవనానికి నేడు శంకుస్థాపన

ఈనాడు, అమరావతి: రాష్ట్ర హైకోర్టు అదనపు భవనానికి సోమవారం శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర, ఇతర న్యాయమూర్తులు, సీఆర్‌డీఏ అధికారులు హాజరవుతారు. ప్రస్తుతం ఉన్న భవనం పూర్తి స్థాయి కోర్టు విధుల నిర్వహణకు సరిపోకపోవడంతో అదనపు భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇది 5 అంతస్తులుంటుంది.

Date : 13/12/2021 EditionName : ANDHRA PRADESH PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# అమరావతిలో హైకోర్టు అదనపు భవన నిర్మాణానికి రెండు సంస్థల బిడ్

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతిలో హైకోర్టు అవసరాలకు కొత్త భవన నిర్మాణానికి రెండోసారి టెండర్ పిలవగా రెండు సంస్థలు బిడ్లు వేశాయి. హైకోర్టు భవనం పక్కనే జీ+3 విధానంలో 76 వేల చ.అడుగుల నిర్మిత ప్రాంతం గల భవన నిర్మాణానికి రూ.29.40 కోట్లతో అమరావతి మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏఎంఆర్‌డీఏ) ఆగస్టులో టెండర్లు పిలిచింది. ఒకే ఒక సంస్థ బిడ్ దాఖలు చేయడంతో దాన్ని రద్దు చేసి, మళ్లీ టెండర్లు పిలిచింది. సెప్టెంబరు 29లోగా బిడ్లు దాఖలు చేయాలని కోరింది. గతంలో ముందుకొచ్చిన సంస్థతో పాటు, మరో ప్రముఖ నిర్మాణ సంస్థ కూడా ఈసారి బిడ్ వేసినట్లు తెలిసింది. రెండు సంస్థలు బిడ్ వేశాయి.. కాబట్టి ఈసారి ఏదో ఒక సంస్థకు టెండర్ ఖరారు చేసి పనులు అప్పగిస్తారని భావిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

Date : 01/10/2021 EditionName : ANDHRA PRADESH PageNo :